


17వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ లక్ష్మీకిషన్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేశ్

# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

గజ్వేల్‌అర్బన్, నవంబర్ 23 : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిందని గజ్వేల్– ప్రజ్ఞాపూర్ 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీకిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేశ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీ, టీవీఎస్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయన్నారు. రజకులు, నాయీబ్రాహ్మణుల వృత్తుల నిర్వహణకు ఉచిత విద్యుత్ అందించడంతో వారంతా ఆర్థికంగా బలోపేతమయ్యారన్నారు. దివ్యాంగ, వృద్ధ, వితంతువులతోపాటు ఒంటరి మహిళలు ఇతరులపై ఆధారపడకుండా జీవితాన్ని గడుపుతున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆరే మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సాజిద్, సంజయ్, రవీందర్‌రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను గెలిపించాలి



బంగ్లావెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ అమరావతి, బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, నవంబర్ 23 : గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని ఎంపీపీ దాసరి అమరావతి ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని బంగ్లావెంకటాపూర్‌లో ఎంపీపీ ఇంటింటికీ తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి కేసీఆర్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్వేల్‌ను కేసీఆర్ రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దారన్నారు. కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాపురెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్, ఎంపీటీసీ లడ్డా, నాయకులు నర్సింహులు, రవీందర్‌గౌడ్, బురాన్ పాల్గొన్నారు.

# అన్నివర్గాలకు సమప్రాధాన్యత

గజ్వేల్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు సమప్రాధాన్యత లభిస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని దాచారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. గ్రామాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత కల్పించడంతో నేడు గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపిస్తున్నదన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ చేయడంతోపాటు ధాన్యం కొనుగోలు చేసి నేడు రైతుల పాలిట సీఎం కేసీఆర్ దేవుడయ్యారన్నారు. రైతులకు ఇంత ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, నాయకులు చిన్నమల్లయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.



దాచారం ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, నాయకులు

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



గజ్వేల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, కార్మికుల రక్షణ కోసం బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో భవన నిర్మాణ కార్మికులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రాబోయే రోజుల్లో కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. నేడు కార్మికులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా దొరుకుతున్నాయన్నారు. నిర్మాణ రంగంలో మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయంటే కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధే కారణమన్నారు. గతంలో గజ్వేల్ ఎట్లుండే.. ఇప్పుడెట్లుందో ప్రజలు ఆలోచించాలని, అందుకు కేసీఆర్ కృషి ఫలితమేనన్నారు. కేసీఆర్ రాకతోనే ఎంతో మార్పు చూస్తున్నామని, అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గుంటుక రవి, గాలెంక నర్సింహులు, దుర్గయ్య, శ్రీరాంరాజు, బాకి బాలేశ్, చంద్రం పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీని నమ్మితే బతుకులు ఆగం**

ములుగు, నవంబర్ 23 : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి బతుకులు ఆగం చేసుకోవద్దని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ములుగు మండలం బండమైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఎఫ్‌డీసీ చైర్మన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలంతా కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేశాయన్నారు. కల్యాణలక్ష్మి, ఆసరా పథకాలతో ప్రజల్లో భరోసాను పెంచగా, రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీటితో రైతులంతా బంగారు పంటలు పండిస్తున్నారని తెలిపారు. కేసీఆర్‌కు ఓటు వేసి మూడోసారి సీఎంగా చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ములుగు : ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

# కేసీఆర్‌తోనే వాణిజ్యపరంగా గజ్వేల్ అభివృద్ధి



గజ్వేల్ : దుకాణాల్లో ప్రచారం చేస్తున్న సంతోష్‌గుప్తా, కౌన్సిలర్ మెట్టయ్య

గజ్వేల్ అర్బన్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహించడంతోనే గజ్వేల్ వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందిందని కొండపోచమ్మ డైరెక్టర్ గోళి సంతోష్‌గుప్తా, గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ 15వ వార్డు కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్యులతో కలిసి వ్యాపార సంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల క్రితం గజ్వేల్‌లో నామమాత్రంగా ఉన్న వ్యాపారాలు.. ఇప్పుడే హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. రిలయన్స్, టాటా తదితర కార్పొరేట్ సంస్థలన్నీ గజ్వేల్‌కు వచ్చాయని, ఇదంతా కేసీఆర్ గజ్వేల్‌కు ప్రాతినిధ్యం వహించడంతోనే సాధ్యమైందన్నారు. గజ్వేల్‌కు రైల్వే సౌకర్యం రావడంతో కార్పొరేట్ సంస్థలు గజ్వేల్ ప్రాంతాన్ని కేంద్రంగా మార్చుకుని వ్యాపారాలు ప్రారంభించాయన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో ఎంతో మార్పువచ్చిందన్నారు. కార్పొరేట్ కంపెనీలతో ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని, భవిష్యత్‌లో మరింత గొప్పగా గజ్వేల్ వ్యాపార వాణిజ్యకేంద్రంగా మారనుందన్నారు. గజ్వేల్‌లో సమీకృత మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణం, రింగురోడ్డుతో గజ్వేల్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేయాలన్నా, ప్రజలకు భవిష్యత్‌లో ఉపాధి లభించాలన్నా కేసీఆర్ మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అత్తెల్లి రవి, ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, సంపత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మర్కూక్, నవంబర్ 23 : విధినిర్వహణలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీపీ శ్వేత సూచించారు. గురువారం మర్కూక్, జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్లను సీపీ సందర్శించారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. సీపీ వెంట ఏసీపీ రమేశ్, గజ్వేల్ రూరల్ సీఐ జానకీరాంరెడ్డి మర్కూక్ ఎస్సై శంకర్, జగదేవ్‌పూర్ ఎస్సై చంద్రమోహన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



నర్సన్నపేటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్

## నర్సన్నపేట దశ మారింది

మర్కూక్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ నర్సన్నపేటను దత్తత తీసుకోవడంతో గ్రామస్తుల దశ మారిందని సర్పంచ్ మాధవీరాజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సీఎం దత్తత గ్రామం నర్సన్నపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మా ట్లాడుతూ నర్సన్నపేటను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి ఇంటికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మేలును మరువొద్దు

వర్గల్, నవంబర్ 23 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మేలును మరువకుండా కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం వర్గల్, తున్కిఖల్సాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి కటికె సంధ్యాజానీ, ఎంపీటీసీ గొడుగు జనార్దన్, శ్రీరాం నర్సింహులు, ఉపసర్పంచ్ లక్ష్మణ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాబుగౌడ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు